


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 111 | మంగళవారం 16 - 12 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 111 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 16 TUESDAY DECEMBER 2025 PAGES : 8 Rs :2-00


# స్మాల్ సర్క్యులేషన్ పత్రికలకు ఎంపానెల్‌మెంట్ అడ్డంకి తొలగించాలి.. ఎన్.ఎ.ఆర్.ఎ

## స్మాల్ సర్క్యులేషన్ పత్రికలకు అక్రిడేషన్ హక్కు :స్టేట్ అక్రిడేషన్ మంజూరుకు ఎన్.ఎ.ఆర్.ఎ డిమాండ్

రాయల్ జర్నలిజం(అమరావతి) డిసెంబర్ 15 : స్మాల్ సర్క్యులేషన్ కలిగిన పత్రికలకు ఎంపానెల్‌మెంట్‌ను షరతుగా పెట్టకుండా స్టేట్ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఎ.ఆర్.ఎ) డిమాండ్ చేసింది. ఎంపానెల్‌మెంట్ లేకపోతే అక్రిడేషన్ ఇవ్వకూడదనే నిబంధనకు చట్టపరమైన ఆధారం లేదని పేర్కొంటూ, ఈ విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరింది. ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా గుర్తింపు పొందిన మీడియా స్వేచ్ఛను పరిమితం చేసేలా ఇటీవలి ఎంపానెల్‌మెంట్ నిబంధనలు అమలవుతున్నాయని ఎన్.ఎ.ఆర్.ఎ ఆరోపించింది. గతంలో స్టేట్ హెడ్‌క్వార్టర్స్ అక్రిడేషన్‌తో ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా కవర్ చేసిన స్మాల్ సర్క్యులేషన్ పత్రికలు, కేవలం ఎంపానెల్‌మెంట్ లేదనే కారణంతో అక్రిడేషన్‌కు దూరమవుతున్నాయని పేర్కొంది. దీనివల్ల వందలాది చిన్న పత్రికలు, వేలాది జర్నలిస్టులు నష్టపోతున్నారని తెలిపింది. ఈ అంశంపై ఎన్.ఎ.ఆర్.ఎ ప్రతినిధులు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సమాచార %డ% ప్రజా సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్‌ను రెండు సార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించినట్లు వెల్లడించారు. ఇటీవల అమల్లోకి వచ్చిన ఎంపానెల్‌మెంట్ నిబంధనల వల్ల ఎదురవుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.

**లీగల్ అంశాలు**

సమాచార హక్కుచట్టం, ప్రెస్ స్వేచ్ఛకు సంబంధించిన నిబంధనలు మరియు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం ప్రెస్ స్వేచ్ఛను పరిమితం చేసే ఏ నిర్ణయమైనా చట్టపరమైన ఆధారం కలిగి ఉండాలని ఎన్.ఎ.ఆర్.ఎ పేర్కొంది. అయితే "ఎంపానెల్ లేకుంటే అక్రిడేషన్ ఇవ్వకూడదు" అనే నిబంధన ఏ జీవోలోనూ, కేంద్ర మార్గదర్శకాలలోనూ, అధికారిక నోటిఫికేషన్‌లలోనూ లేదని స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రకటనల పంపిణీ కోసం ఎంపానెల్‌మెంట్ అవసరం కావొచ్చని, అయితే అక్రిడేషన్‌కు ఎంపానెల్‌మెంట్‌ను అనుసంధానం చేయడం సరైనది కాదని అభిప్రాయపడింది. ఇది గతంలో ఎప్పుడూ అమల్లో లేని విధానమని, తాజాగా అధికారులు రూపొందించిన నియమంగా మారిందని ఆరోపించింది.

**చిన్న పత్రికల పాత్ర**




గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దిన, వార, పక్ష, మాస పత్రికల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న స్మాల్ సర్క్యులేషన్ పత్రికలు ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎన్.ఎ.ఆర్.ఎ పేర్కొంది. ఎన్నో ఏళ్లుగా స్టేట్ అక్రిడేషన్‌తో సేవలందించిన పత్రికలు అక్రిడేషన్‌కు దూరమవడం మీడియా వ్యవస్థకు శుభసూచకం కాదని హెచ్చరించింది.

**డిమాండ్లు**

ఎన్.ఎ.ఆర్.ఎ తన డిమాండ్లుగా గతంలో స్టేట్ హెడ్‌క్వార్టర్స్ అక్రిడేషన్ కలిగిన పత్రికలను ప్రత్యేకంగా పునఃపరిశీలించడం, పత్రికల అనుభవం, విశ్వసనీయత, గత కథనాల ఆధారంగా అక్రిడేషన్ మంజూరు చేయడం, ఎంపానెల్‌మెంట్‌ను అక్రిడేషన్ షరతుగా తొలగించడం, ప్రతి జిల్లాకు కనీసంగా అక్రిడేషన్లను కేటాయించడం, ఎంపానెల్‌మెంట్‌తో సంబంధం లేకుండా అర్హత కలిగిన ఎడిటర్లకు స్టేట్ అక్రిడేషన్‌లు ఇవ్వడం వంటి అంశాలను పేర్కొంది. ఈ అంశంపై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి, అధికారులను పలుమార్లు కలిసినట్లు, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని ఎన్.ఎ.ఆర్.ఎ ప్రతినిధులు తెలిపారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిరసిస్తూ వైసిపి నేతల భారీ ర్యాలీ

రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 15 : బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం బాపట్ల జిల్లా వైసిపి అధ్యక్షుడు డాక్టర్ మేరుగ నాగార్జున, బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి, రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈపూరి గణేష్, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికోటి అశోక్ బాబు, అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ అశోక్, పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో చీరాల నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ సారధ్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ



నిరసిస్తూ కోటి సంతకాలతో బాపట్ల పట్టణంలో వైసిపి నేతలు ప్రజా ఉద్యమం చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదం తొక్కారు. ప్రజానీకం పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ శ్రేణులు రోడ్డు మీదకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. బాపట్ల డీఎం పల్లి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి చీలు రోడ్డు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 21వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 15 : జాతీయస్థాయి పల్స్ పోలియో కార్యక్రమం ఈనెల 21వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంపై వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్ లో విడుదల చేశారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమర్ధంగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 21వ తేదీన అన్ని ప్రాంతాలలో పల్స్ పోలియో చుక్కల మందు వేయాలన్నారు. 22, 23వ తేదీలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కల మందు వేయాలన్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయాలని పలు సూచనలు చేశారు. రోగులకు అన్ని విధాలుగా వైద్య సేవలు పరిపూర్ణంగా అందించిన 17 వైద్యశాలలకు జిల్లా కలెక్టర్ అవార్డులను ప్రదానం చేశారు. సంబంధిత వైద్యాధికారులకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ప్రజాసేవే లక్ష్యంగా పోలీస్ లు పనిచేయాలి.....ఎస్పీ ఉమామహేశ్వర్



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 15 : అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తి, మొక్కవోని దీక్షను నేటి యువత ఆదర్శంగా తీసుకుని లక్ష్య సాధనలో ముందుకు సాగాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ కోరారు. శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు జాతి చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహానుభావుడని కొనియాడారు. 1901 మార్చి 16న నెల్లూరు జిల్లా పద్మావతీపురంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే సేవాభావం, త్యాగబుద్ధితో పెరిగారని తెలిపారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా, గాంధేయవాదిగా మహాత్మా గాంధీ సత్యం%-%అహింస సిద్ధాంతాలను జీవితాంతం ఆచరించారని పేర్కొన్నారు. ఉద్యోగం, సౌకర్యవంతమైన జీవితం ఉన్నప్పటికీ, వాటన్నింటినీ త్యాగం చేసి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. హరిజనోద్ధరణ కార్యక్రమాలలో విశేష పాత్ర పోషించారని, రాజకీయ పదవులు గానీ, వ్యక్తిగత లాభాల పట్ల గానీ ఎలాంటి ఆసక్తి చూపకుండా ప్రజల హక్కుల కోసమే నిరంతరం పోరాటం సాగించారని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలనే ఆశయంతో ఆయన చేసిన పోరాటం చరిత్రాత్మకమన్నారు. మద్రాసు ప్రెసిడెన్సీలోని తెలుగు ప్రాంతాలను వేరు చేసి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ 1952 అక్టోబర్ 19న మద్రాసు (చెన్నై)లో ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారని వివరించారు. 58 రోజుల పాటు కొనసాగిన ఆ దీక్షలో ఆరోగ్యం తీవ్రంగా క్షీణించినప్పటికీ తన నిర్ణయాన్ని మార్చుకోలేదని, చివరకు 1952 డిసెంబర్ 15న తెలుగు ప్రజల కల సాకారం కావాలని కోరుకుంటూ ప్రాణత్యాగం చేశారని తెలిపారు. ఆయన మరణానంతరం 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆయన త్యాగమే భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు బాట వేసిందన్నారు. పొట్టి శ్రీరాములు కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక ఉద్యమం, ఒక స్ఫూర్తి అని తెలిపారు. ఆయన జీవితం త్యాగం, నిబద్ధత, నిజాయితీకి ప్రతీకగా నిలిచిందని, తెలుగు ప్రజల హక్కుల సాధనలో ఆయన చూపిన మార్గం నేటికీ తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని చెప్పారు. అందుకే ఆయనను గర్వంగా "ఆంధ్రుల అమరజీవి"గా స్మరిస్తున్నామని తెలిపారు. ప్రజాసేవే సంకల్పంగా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డీఎస్పీ పి.బాల మురళీకృష్ణ, ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి, ఏఓ బి. శ్రీనివాసరావు, ఆర్.ఐ. షేక్ మౌలుద్దీన్, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అమర్నాథ్



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 15 : రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాపట్ల జిల్లాకు చెందిన గుడివాడ అమరనాథ్, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులుగా వంకా ప్రభాకరరావు ఎన్నికయ్యారు. ఆదివారం కడపలో రాష్ట్ర అధ్యక్షులు లంకపల్లి సాయి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన 79 వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఇరువురు బాపట్ల జిల్లా నుండి రాష్ట్ర సంఘానికి ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల అభిమానాన్ని చొరగొన్న సంఘముగా, ఉద్యమాలకు ఊపిరిగా, విద్యరంగ సమస్యలపై అలుపెరుగని పోరాడిన చరిత్ర కలిగిన సంఘంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా వీరివురను బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు, ఆర్థిక కార్యదర్శి పివి నాగరాజు, అసోసియేట్ అధ్యక్షులు నూర్ భాషా సుభాని, రాష్ట్ర కౌన్సిలర్లు జి .ఉదయ శంకర్ డివి. సుబ్బారావు ఇతర కార్యవర్గ సభ్యులు శివాంజనేయులు, బత్తుల నాగరాజు, తోట శివయ్య, ఏవీ నారాయణ తదితరులు అభినందించారు.

# పొట్టి శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి....ప్రసూన రాణి

రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 15 : పొట్టి శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి.ప్రసూన రాణి అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ కళాశాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలనే లక్ష్యంతో 56 రోజుల పట్టు నిరాహార దీక్ష చేసి అమరుడైన పొట్టి శ్రీరాములు తెలుగు వారికి సదా స్మరణీయుడన్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు ప్రాంతాలను విడదీసి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే ఆయన డిమాండు నాడు తెలుగు ప్రజలను ఏకం చేసిందని, ఆయన చేసిన ఉద్యమ ఫలితమే నేటి ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావమన్నారు. తొలుత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించి, ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు. తాను అనుకున్న లక్ష్య సాధన కోసం తన ప్రాణాలను సైతం అర్పించడానికి వెనుదీయని పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 15 : ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిది అని డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్ అన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్మిత్ మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం చేసిన అపార త్యాగాలను విద్యార్థులు గుర్తించుకోవాలన్నారు. ఆయుధాలు లేకుండా అహింసా మార్గంలో పోరాడి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాల పట్ల నిబద్ధత ఉండాలని, సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. అనంతరం డాక్టర్ కృపావతి మాట్లాడుతూ అమరజీవి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఆయన స్వీయ త్యాగం, గాంధేయ సిద్ధాంతాలపై నడిచిన జీవితం యువతకు ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. జి.రవిబాబు, డా. బి



శ్రీనివాసులు, డా. కెవిఎస్ రామిరెడ్డి, డా. ఎస్ విష్ణువర్ధన్, డా. కే లావణ్య, డా. బి రాజు కిరణ్ పాల్గొన్నారు.

# వృద్ధుల పట్ల సహృదయ భావనతో సమస్యలు పరిష్కరించాలి

## బిపి జి ఆర్ ఎస్ లో 75 అర్జీలు: బిజిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్

రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 15 : వృద్ధులపట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సహృదయ భావనతో వారి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన వివిధ సమస్యలపై 75 మంది అర్జీదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి, అర్జీలను చట్టపరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా



వ్యవహరిస్తూ వెంటనే సమస్యలు పరిష్కరించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ సూచించారు. సమాజంలో కొందరు వ్యక్తులు వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మన మొదటి గురువులు తల్లి దండ్రులని, వారు మన కోసం తమ జీవితాన్ని త్యాగం చేశారని ప్రతి ఒక్కరూ గ్రహించాలని జిల్లా ఎస్పీ హితవు పలికారు. వృద్ధాప్యంలో వారిని నిర్లక్ష్యం చేయడం సరికాదని, వారిని ఆదరించి, గౌరవించి, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, డిసిఆర్బీ డీఎస్పీ పి. బాల మురళీకృష్ణ, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ కె. భుజంగరావు, పీజీఆర్ఎస్ సెల్ డబ్ల్యూఎస్ఐ లక్ష్మీరా జ్యం, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి అర్జీని పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నిక్షిప్తం చేయాలి

## సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

## అన్ని మండలాలలో పిజిఆర్ఎస్ తప్పనిసరి




రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 15 : రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల తహసిల్దార్ కార్యాలయాలలో నమోదైన ప్రతి అర్జీని పీజీఆర్ఎస్ పోర్టల్ లో నిక్షిప్తం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పీజీ ఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు వీక్షణ సమావేశం ద్వారా హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించికున్నారు. కొన్నిటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపగా, కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారణకు ఆదేశించారు. మొత్తంగా 173 అర్జీలు నమోదు అయ్యాయి. రెవెన్యూ డివిజన్, మండల స్థాయిలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమాలు బాగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని మండల కార్యాలయాలలో తప్పనిసరిగా పిజిఆర్ఎస్ జరగాలన్నారు. అధికారులకు ఇచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో అర్జీలను సమర్పించాలన్నారు. అక్కడ పరిష్కారం జరగకపోతే ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వాలన్నారు. అప్పటికీ పరిష్కారం దొరకని పక్షంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వాలని వివరించారు. ఈ విధానం ప్రజలకు అర్థమయ్యేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పంచాయతీ శాఖ, డిఆర్డిఏ, చీరాల మున్సిపాలిటీ, వేటపాలెం తహసిల్దార్ పరిధిలో అర్జీలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. పనరావృతమయ్యే అర్జీలలలో రిజిస్ట్రేషన్ శాఖకు 54 నమోదు కావడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీజీఆర్ఎస్ అర్జీలపై ఎప్పటికప్పుడు ఆడిట్ నిర్వహించాలన్నారు. ఇ-ఆఫీస్ విధానాన్ని అధికారులు అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆఫీస్ విధానంలో ఒకరోజు 9 గంటల్లో బాపట్ల జిల్లా నుంచి 1,363 ఫైల్స్ చూడడం, పరిష్కరించడంపై రాష్ట్రంలోనే ఏడో స్థానంలో నిలిచానన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులంతా కలెక్టర్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఖజానా శాఖలో ఇ-ఫైల్స్ ఒక్కటి కూడా నమోదు కాకపోవడంపై ఆరా తీశారు. నిర్లిప్తంగా ఉండరాదని, కచ్చితంగా ఈ ఫైలింగ్ జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీఓ గ్లోరియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, తదితరులు పాల్గొన్నారు.

# భాష ప్రయుక్త రాష్ట్రాల సాధనకు పొట్టి శ్రీరాములు స్ఫూర్తిదాయకం..... కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 15 : భాష ప్రయుక్త రాష్ట్రాల సాధనకు పొట్టి శ్రీరాములు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాల్లో జరిగింది. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ రోజుగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. స్థానిక పిజిఆర్ ఎస్ హాల్ లో ఏర్పాటుచేసిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీఓ గ్లోరియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంత రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే వాజ్ పేయి విగ్రహావిష్కరణ



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 15 : మాజీ ప్రధాన మంత్రి భారతరత్న దేశంలో సుపరిపాలనకు ఆద్యుడు అటల్ బిహారి వాజ్ పేయి అని ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలలో సందర్భంగా నేడు మండల పరిధిలో ఇంజనీరింగ్ కళాశాల వై జంక్షన్ వద్ద వాజ్ పేయి విగ్రహం ఆవిష్కరించడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం చేపట్టిన అటల్ - మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వాజ్ పేయి ఆశయాలను ప్రధాని మోదీ ముందుకు తీసుకెళుతున్నారని వ్యాఖ్యానించారు. వాజ్ పేయి జాతీయవాదం, ప్రజాస్వామ్య విలువలు, మానవతావాదానికి ప్రతీకగా నిలిచిన గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ఆయన హయాంలో పోఖ్రాన్ అణు పరీక్షలు, స్వర్ణ చతుర్భుజి రహదారి ప్రాజెక్ట్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, టెలికాం విప్లవం వంటి చరిత్రాత్మక విజయాలు దేశం సాధించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బాపట్ల జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు మాలకొండయ్య, బాపట్ల జిల్లా బిజెపి జాతియ అధ్యక్షులు కొండమూది బంగారు బాబు తదితరులు పాల్గొంటారని తెలియజేశారు. కావున వాజ్ పేయి అభిమానులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గం ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉక్కు మనిషి పటేల్



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 15 : దేశ సమైక్యతకు, సమగ్రతకు పాటుపడిన వారిలో అగ్రగణ్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. పటేల్ 75 వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పటేల్ నగర్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఏకీకరణలో ఆయన అద్భుతమైన పాత్రను పోషించారు అన్నారు. ఉక్కుమనిషిగా సంస్థానాలను విలీనపరచడంలో ఆయన ప్రతిభ అద్వితీయమైనది అని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరంలోని అన్ని ఘట్టాలలో ఆయన చురుకుగా పాల్గొనడం జరిగిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధునిగా ఆయన చేసిన త్యాగం నిరుపమానమైనది. దేశ తొలి ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు అనన్య సామాన్యమైనవి. సివిల్ సర్వీస్ ల పితామహుడిగా ఖాతికెక్కారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటేల్ నగర్ పురపాలక ప్రాథమిక పాఠశాల హేచ్. ఏం. యు. మెర్సీ జాకబ్, సబ్ పోస్ట్ మాస్టర్ సిహెచ్ వెంకటేశ్వర రావు, ఉపాధ్యాయులు పద్మ, సుశీల, నాగవేణి, ఎన్ వెంకటేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పికి సమస్యలు విన్నవించుకున్న 75 మంది అర్జీదారులు



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 15 :వృద్ధుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సహృదయ భావనతో వారి సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 75 మంది అర్జీదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు. వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి, అర్జీలను చట్టపరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. వృద్ధుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సహృదయ భావనతో వారి సమస్యలు పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు. సమాజంలో కొందరు వ్యక్తులు వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మన మొదటి గురువులు తల్లి%-%దండ్రులని వారు మన కోసం తమ జీవితాన్ని త్యాగం చేశారని ప్రతి ఒక్కరూ గ్రహించాలని జిల్లా ఎస్పీ హితవు పలికారు. వృద్ధాప్యంలో వారిని నిర్లక్ష్యం చేయడం సరికాదని, వారిని ఆదరించి, గౌరవించి, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా ఎస్పీ తెలిపారు. కుటుంబ కలహాలు, స్థల వివాదాలు, నగదు లావాదేవీలకు సంబంధించిన సమస్యలు, వృద్ధాప్యంలో తమను చూసుకోవడం లేదని వృద్ధులు వ్యక్తం చేసిన ఫిర్యాదులు తదితర పలు సమస్యలపై పిర్యాదిదారుల నుండి మొత్తం 75 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, డిసిఆర్బీ డీఎస్పీ పి. బాల మురళీకృష్ణ, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ కె. భుజంగరావు, పీజీఆర్ఎస్ సెల్ డబ్ల్యూఎస్ఐ లక్ష్మీరాజ్యం, ఇతర పోలీస్ అధికారులు,



సిబ్బంది పాల్గొన్నారు.

# పీపీపీ మోడల్ ద్వారా వైద్య రంగంలో విప్లవం

**గతంలో 20 ఏళ్లలో పూర్తయ్యే మెడికల్ కాలేజీల నిర్మాణాలు కేవలం 2 సంవత్సరాల్లో పూర్తవుతాయి**
**మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700–2000కి పెరుగుతాయి**
**పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 850 సీట్లు కేటాయింపు**
**యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు ఉచిత, కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుంది**
**జగన్ హయాంలో 18 శాతమే కాలేజీలు నిర్మాణంలో పూర్తయ్యాయి**



అమరావతి, డిసెంబర్ బీ15 పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్ ద్వారా వైద్య విద్యలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ విధానం పేద ప్రజలకు, మధ్యతరగతి విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా రూపుదిద్దబడిందని ఆయన అన్నారు. వైఎస్సార్‌సీపీ ధర్నా పేరుతో మాయాజాలం చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, ఈ పార్టీ గత ఐదు ఏళ్లలో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనుకకి తానీడిచి, ప్రజలను నిర్లక్ష్యానికి వదిలేసిందని, కేవలం 11 సీట్లు మాత్రమే ప్రజలు ఇచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. జగన్ మోహన్ రెడ్డి పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలిపోయి, అసెంబ్లీకి రాకుండా చరిత్రలో నిలిచిపోతున్నారని, ఇలాంటి పార్టీకి ప్రజా ఉద్యమాలు చేసే అర్హత లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న పీపీపీ మోడల్ ద్వారా మెడికల్ కాలేజీల నిర్మాణం కేవలం 2 సంవత్సరాల్లో పూర్తవుతుందని, గతంలో అదే పనికి 20 ఏళ్లు పడుతుందని వివరించారు. పీపీపీ విధానం ద్వారా మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700%–%2000కి పెరుగుతాయని, ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం 850 సీట్లు కేటాయింపుగా ఉంటాయని చెప్పారు. అదనంగా 220 సీట్లు ప్రభుత్వ కోటాలో 110 సీట్లు పెరుగుతాయని, పీపీపీ ఆసుపత్రుల్లో అంతర్జాతీయ స్థాయి వసతులు, హై–క్వాలిటీ సిబ్బంది, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు అందుబాటులో ఉంటారని, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**వైఎస్సార్‌సీపీ పాలనలో వైఫల్యాలు**

గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ పాలనలో మెడికల్ రంగంలో చేసిన విఫలతలను కూడా మంత్రి అచ్చెన్నాయుడు ఎత్తిచూపారు. ఈ సమయంలో ఖర్చు చేసిన రూ. 1550 కోట్లు కేవలం కేంద్ర నిధులే, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, 18 శాతమే కాలేజీలు నిర్మాణంలో పూర్తయిందని తెలిపారు. జగన్ ప్రారంభించిన ఐదు కాలేజీలను నేషనల్ కౌన్సిల్ పాఠశాల స్థాయిలో నిర్మాణం అని గుర్తించి సీట్లు తగ్గించిందని, కోవిడ్ సమయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు రాష్ట్రంలో లేరని, పేదవారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మౌలిక వసతులు కూడా పొందలేకపోయారని, ప్రజలకు కఠిన పరిస్థితులు ఎదురయ్యాయన్నారు.

**ప్రజలకు భవిష్యత్ లాభాలు**

మహిళలు, పిల్లలు, పేదవారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, కూటమి ప్రభుత్వం పీపీపీ మోడల్ ద్వారా 2 సంవత్సరాల్లో మెడికల్ కాలేజీలు పూర్తిచేయగలుగుతుందని, మొత్తం సీట్లు 1700%–%2000కి పెరుగుతాయని, పేదవారికి ప్రత్యేకంగా 850 సీట్లు కేటాయించబడుతాయని, ఆసుపత్రుల్లో 1500 బెడ్స్ వరకు విస్తరణ జరుగుతుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైఎస్సార్‌సీపీ చేసే 'నాటకాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు. పీపీపీ మోడల్ ద్వారా పేదలకు, మధ్యతరగతికి, ప్రజలకు అందుబాటులో ఉన్న వనరులను తెలియజేయాలని కోరారు.

**కోటి సంతకాల సేకరణ ఓ మాయాజాలం**

వైఎస్సార్‌సీపీ "కోటి సంతకాల సేకరణ" పేరుతో ప్రజలను మాయాజాలంలో మోసాడుతున్న విధానాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. ఇలాంటి నాటకాలు పేద, మధ్యతరగతి ప్రజలను వంచించడమే కాక, వారి కష్టాలను రాజకీయ ప్రయోజనాలకు తిప్పే ప్రయత్నం మాత్రమే అని మంత్రి అన్నారు. కేవలం సంతకాల సేకరణతోనే గందరగోళం సృష్టించడం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ మాయాజాలం, ప్రజల కోసం నేరుగా ఉపయోగపడని వ్యర్థ ప్రయత్నమని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం నిజమైన పనితో, ప్రజల శ్రేయస్సుకు, పేదవారి అభివృద్ధికి ముందడుగు వేస్తోంది, వైసీపీ చేస్తున్న వ్యర్థ నాటకాలను ప్రజలు గమనించి, తిరస్కరించాలని పిలుపునిచ్చారు. జారీ చేసిన వారు: పిఆర్వో, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక , మత్స్యశాఖ మంత్రివర్యుల కార్యాలయం

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).

**జగ్గయ్యపేట**

జగ్గయ్యపేట పట్టణం 29వ వార్డు అయ్యప్ప నగర్‌లో రూ.30 లక్షల వ్యయంతో 300 మీటర్ల మేర నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పరిశీలించారు. వెల్డింగ్ శ్రీను ఇంటి వద్ద నుంచి ప్రభుత్వ గర్ల్స్ హాస్టల్ వరకు, అలాగే కాసర్గడ్డ నరేష్ ఇంటి వద్ద నుంచి గెల్ల పూర్ణయ్య ఇంటి వరకు నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను వార్డు కౌన్సిలర్ కంచేటి గీతారాణితో కలిసి పరిశీలించి, పనుల నాణ్యతను కాపాడుతూ నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పునుగుపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



# సెమీ క్రిస్టమస్ వేడుకలు



**జగ్గయ్యపేట** .మండలంలోని షేర్ మొహమ్మద్ పేట ఆర్సీఎం చర్చి నందు సెమీ క్రిస్మస్ వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ఫాదర్ జయరాజు మాట్లాడుతూ ఏసేపు తండ్రి మరియ మాత తల్లి గర్భము ధరించి లోక రక్షకుడు జన్మించెను. ప్రజలను తాము చేయు పాపముల నుండి రక్షించుటకు భూలోకమునకు వచ్చెను.ఆయనే ప్రభువైన క్రీస్తు అన్నారు. తదుపరి క్రిస్మస్ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ జయరాజు,బ్రదర్ సుధాకర్,సిస్టర్స్ శైల,లిని,పాస్టర్స్ ఏలియా,పిలిప్,సంఘ పెద్దలు అన్నెపాగ సురేష్,కిషోర్ బాబు,మరియమ్మ, కుమారి, సాగర్ మాత, రోస్ మేరీ, ఝాన్సీ, పద్మ, సైదమ్మ, సునీత, కరుణ కుమారి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా పేరు మల్లాడి సత్యలింగం నాయకర్‌గా సాధిస్తాం...

కాకినాడ

బ్రిటిష్ పాలకుల కాలంలో వేదపాఠశాల స్థాపనతో సనాతన ధర్మానికి శ్రీకారం చుట్టడమే కాకుండా, ఒకటో తరగతి నుంచి పీజీ వరకు విద్యనందించే ఎమ్ఎస్ చారిటీస్ విద్యా సంస్థలను స్థాపించి, వందల ఎకరాల భూమిని విద్యార్థుల భవిష్యత్ కోసం దానం చేసి శాశ్వత విద్యాధానానికి ప్రతీకగా నిలిచిన మహా విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్ పేరును కాకినాడ జిల్లాకు పెట్టాలని కోరుతూ ఆదివారం ఉప్పలంక గ్రామంలో వేలాది మందితో భారీ బహిరంగ సభ జరిగింది. మల్లాడి సత్యలింగం నాయకర్ కాకినాడ జిల్లా నామకరణ సాధన సమితి అధ్యక్షుడు పంపన రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు మల్లాడి అభిమానులు, ఎమ్ఎస్ఎన్ చారిటీస్ పూర్వ విద్యార్థులు, మత్స్యకార సామాజిక వర్గ మేధావులు, పారిశ్రామికవేత్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యమానికి బలమిచ్చారు.




ముఖ్య అతిథిగా పాల్గొన్న తమిళనాడు పీఎంకే పార్టీ వైస్ ప్రెసిడెంట్ అన్బుమణి రామ్ దాస్ తనయుడు గుణనిధి ధనరాజ్, కాకినాడ జిల్లా పేరు మల్లాడి సత్యలింగం నాయకర్‌గా నామకరణం చేయాలని కోరుతూ తన తండ్రి ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ప్రత్యేక లేఖ పంపినట్లు ప్రకటించారు. శాంతియుతంగా సాగుతున్న ఉద్యమాన్ని పట్టించుకోకపోతే మత్స్యకార సామాజిక వర్గ భలం, ఎమ్ఎస్ఎన్ చారిటీస్ పూర్వ విద్యార్థుల గళంతో ఈ ఉద్యమాన్ని ఉధృతతరం చేసి లక్ష్యాన్ని సాధిస్తామని వక్తలు స్పష్టమైన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో చెక్కా అజయ్ వర్మ, నల్లం శ్రీనివాస్, పొన్నమండ రామ లక్ష్మి, ఉప్పలంక సర్పంచ్ బొమ్మిడి నాయామి తదితరులు పాల్గొనగా కార్యక్రమంలో ముందుగా ప్రదర్శన చేసిన నాయకర్ డ్రామాకు చక్కని సంగీతం అందించిన మ్యూజిక్ డైరెక్టర్ కె.వి. రమణ ను ముఖ్య అతిథి తమిళనాడు పీఎంకే పార్టీ వైస్ ప్రెసిడెంట్ అన్బుమణి రామ్ దాస్ తనయుడు గుణనిధి ధనరాజ్ చేతులు మీదుగా ఘనంగా సత్కరించారు.

# యుఐడిఎఐ ఆధార్ సేవ కేంద్రపునః ప్రారంభం



కాకినాడ,కాకినాడ స్థానిక బాలా త్రిపుర సుందరి ఆలయం ఎదురుగా యుఐడిఎఐ ఆధ్వర్యంలో నిర్వహించే ఆధార్ సేవ కేంద్రం నూతన సాంకేతిక హంగులతో సోమవారం చిన్నారులచే, ఆధార్ సేవల వినియోగదారుల సమక్షంలో పునః ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యుఐడిఎఐ హైద్రాబాద్ ప్రాజెక్టు మేనేజర్ షేక్ జావీద్ ప్రారంభం చేశారు. యుఐడిఎఐ ఆధార్ సేవ కేంద్రం మేనేజర్ కె శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ప్రజలకు ఆధార్ సంబంధిత సేవలను మరింత సులభతరంగా చేరువ చేసే ఉద్దేశంతో ఆధార్ సేవ కేంద్రంలో సాంకేతికతను పునరుద్ధరించేందుకు గత నెల 27వ తేదీ నుంచి నుండి ఈ రోజు వరకు మూసి వేసామన్నారు. మరలా నూతన సాంకేతికతతో సోమవారం సేవలను పునః ప్రారంభించడం చాలా సంతోషం కలిగించిందని, ప్రజలందరూ తన ఆధార్ సేవ కేంద్రంకి విచ్చేసి సద్వినియోగపరచుకొని వారి ఆధార్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఆధార్ సేవ కేంద్ర ఆపరేషన్స్ మేనేజర్ శశిధర్ కుమార్, సాయి, భాస్కర్ సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# భారతావనికి హిందూ ధర్మం, సంస్కృతి, సమాజమే ఆత్మ, ప్రాణం...హిందూ సమ్మేళనం లో వక్తలు...



కాకినాడ (

కాకినాడ ప్రేరాజు పేట బస్తీలో నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమం ఆధ్యాత్మిక ఉత్సాహం, జాతీయ చైతన్యంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న సామాజిక సమరసత జిల్లా సంఘ్ శీలామంతుల వీరభద్రరావు హిందూ ధర్మం, సంస్కృతి, సమాజమే భారతదేశానికి ఆత్మ, ప్రాణమని స్పష్టం చేస్తూ ప్రభావవంతమైన ప్రసంగం చేశారు. హిందూ సమాజాన్ని చైతన్యపరచి, సమైక్యపరిచి దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 1925లో ప్రారంభమైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం వందేళ్ల నిరంతర కృషిని ఆయన సింహావలోకనం చేశారు. గత శతాబ్దంలో సాధించిన విజయాలతో పాటు భవిష్యత్ సాధన మార్గాన్ని స్పష్టంగా వివరించిన వీరభద్రరావు, ఈ మహాకార్యంలో ప్రతి హిందూ బంధువు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామ రాజు కళావేదిక అధ్యక్షులు కర్రి అచ్యుత్ రామిరెడ్డి, రాఘవేంద్ర చీట్స్ అధినేత కె. రామ్ గోపాల్, పిల్లా శ్రీలక్ష్మి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి భాజాపా సీనియర్ నాయకులు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ యెనిమిరెడ్డి మాల కొండయ్య కీలక భూమిక పోషించగా నిమ్మకాయల వీరభద్రరావు, ఆర్ రవిశంకర్ పట్నాయక్,ఆర్. ఎస్. ఎస్ మహిళ కమల, బత్తుల భవాని,ఏడిద కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఘననివాళులు

విశాఖపట్నం, డిసెంబరు 15: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు మహనీయుడని ముఖ్య కార్య నిర్వహణాధికా రి,జిల్లా ప్రజా పరిషత్ శ్రీ పి.నారాయణమూర్తి అన్నారు. సోమవారం ఉదయం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్య నిర్వహణాధికారి శ్రీ పి.నారాయ ణమూర్తి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 53 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పిం చిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పరిపాలనాధికరులు, సిబ్బంది పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# ఏపీలో మహిళల కోసం 'చాయ్‌రస్తాలు'.. ప్రతి నెలా సంపాదన, దరఖాస్తు చేస్కోండి

అమరావతి :మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'చాయ్‌రస్తా' ఫ్రాంచైజ్‌లను ప్రోత్సహిస్తోంది. తక్కువ పెట్టుబడితో సొంత వ్యాపారం చేసుకునే అవకాశం కల్పిస్తూ, బ్యాంకు రుణాల ద్వారా చేయూతనిస్తోంది. నాణ్యమైన టీ, కాఫీలను అందించే ఈ యూనిట్లలో గ్యాస్ అవసరం లేని యంత్రాలు ఏర్పాటు చేస్తారు. శిక్షణతో పాటు, నిర్వహణలోనూ ప్రభుత్వం అండగా నిలుస్తుంది. ఈ మేరకు చాయ్‌రస్తాలను కేటాయిస్తోంది.. అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు చేయూతనిస్తోంది.. వారికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు, వారిని స్వావలంబన దిశగా నడిపించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. 'చాయ్‌రస్తా' ఫ్రాంచైజ్ యూనిట్లను ఏర్పాటు చేస్తోంది. ఈ 'చాయ్‌రస్తా' ఫ్రాంచైజ్ యూనిట్ల ఏర్పాటుతో మహిళలకు ఆర్థికంగా అండగా నిలవడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం. దీని ద్వారా మహిళలు సొంతంగా వ్యాపారం చేసుకుంటూ, ఆర్థికంగా ఎదిగే అవకాశం లభిస్తుంది. బ్యాంకు రుణాలు సులభంగా అందేలా మెప్మా



చర్యలు తీసుకుంటోంది. నెలనెలా వేలల్లో ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ప్రస్తుతం విజయనగరం, రాజాం, బొబ్బిలి, నెల్లిమర్ల పట్టణాల్లో ఈ యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తి ఉన్న మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ యూనిట్లకు మంచి బ్రాండ్ ఇమేజ్ కల్పించి, వినియోగదారులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దనున్నారు. ఇక్కడ నాణ్యమైన టీ, కాఫీలను అందిస్తారు.. ఈ యూనిట్లలో గ్యాస్ అవసరం లేకుండానే టీ, కాఫీ తయారుచేసే మెషిన్లు ఏర్పాటు చేస్తారు. జస్ట్ అలా బటన్ నొక్కితే చాలు, టీ, కాఫీ రెడీ అవుతాయి. ఈ చాయ్‌రస్తా ప్రారంభించడానికి రూ.6.60 లక్షల పెట్టుబడి అవసరం. అలాగే, ముడి సరకుల కోసం అదనంగా రూ.50వేలు కేటాయించుకోవాలి. ప్రభుత్వం ఈ పెట్టుబడిలో కొంత భాగానికి బ్యాంకు రుణాల ద్వారా సహాయం అందిస్తుంది. తొలిదశలో మొత్తం 46 యూనిట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ చాయ్‌రస్తాలలో తక్కువ ధరకే టీ, కాఫీ అందిస్తారు.ఈ కేంద్రాల్లో రూ.20-30కే టీ, కాఫీ, బూస్ట్, బోర్నవిటా, హార్లిక్స్ వంటివి లభిస్తాయి. ఈ కేంద్రాల నిర్వహణకు మహిళలకు శిక్షణ ఇచ్చి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. ఈ చాయ్‌రస్తా కోసం దరఖాస్తు చేసుకున్న మహిళలకు టీ, కాఫీ తయారీ, సరఫరా, నిర్వహణపై మూడు రోజుల పాటు గుంటూరు, విజయవాడల్లో శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తయిన అనంతరం నలుగురు మహిళలు కలిసి ఒక అవుట్‌లెట్‌ను నిర్వహించవచ్చు. ఈ కేంద్రాల కోసం 80-100 అడుగుల స్థలంలో కంటైనర్ స్టాల్‌ను ఏర్పాటు చేస్తారు. ఆసక్తి గల మహిళలు మెప్మాకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారుల వయసు 18 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలి. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి ప్రభుత్వం చేయూతనిస్తోంది. తక్కువ పెట్టుబడితో స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశం.ఈ చాయ్‌రస్తాలను ఏర్పాటు చేసేందుకు రద్దీ ప్రాంతాలను ఎంచుకుంటారు. ఇప్పటికే పట్టణాల్లో స్థలాలను కూడా గుర్తించారు. బస్టాండ్లు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్లు, విద్యా సంస్థలు.. ఇలా జనాలు ఎక్కువగా ఉండేచోట వీటిని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ చాయ్‌రస్తాలతో లాభాలు కూడా వస్తాయి.. దీని కోసం నిధి బ్యాంకు నుంచి రుణాలు కూడా అందేలా చూస్తారు. మెప్మా ద్వారా సాయం, నిరంతర పర్యవేక్షణ కూడా చేస్తారు. ఆసక్తి ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## అర్ధరాత్రి వరకు హైదరాబాద్ మెట్రో సేవలు..
## అలా అయితేనే సర్కార్ లక్ష్యం సాధ్యం..!



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు సేవలు రాత్రి 11 గంటలకే నిలిచిపోవడంతో నగరవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఇది విరుద్ధమని, ప్రయాణికుల భద్రత, సౌకర్యం దృష్ట్యా మెట్రో వేళలను అర్ధరాత్రి వరకు పొడిగించాలని ప్రజలు కోరుతున్నారు.%వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థలో కీలకమైన మెట్రో రైలు సేవలు రాత్రి 11 గంటలకే నిలిచిపోవడంపై నగరవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వరకు చివరి మెట్రో సేవలు రాత్రి 11:45 గంటల వరకు అందుబాటులో ఉండేవి. అర్ధరాత్రి వరకు ప్రజలు రాకపోకలు సాగిస్తుండటంతో.. వృత్తులు, ఉద్యోగాలు, వ్యాపారాలు ముగించుకుని ఇంటికి చేరేందుకు మెజారిటీ ప్రజలు మెట్రోనే నమ్ముకునేవారు. ముఖ్యంగా, రాత్రి ఆలస్యంగా విధులు ముగించుకునే మహిళా ప్రయాణికులు ఎవరి తోడు లేకుండానే మెట్రోలో ధైర్యంగా ఇంటికి వెళ్లగలిగేవారు. కానీ.. గత నెల నుంచి చివరి మెట్రో సేవలు 11 గంటలకు నిలిచిపోవడంతో ఈ భరోసా కరవైందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. మెట్రో లేకపోవడంతో ఆటోలు, క్యాబ్‌లను ఆశ్రయించాల్సి వస్తుందని, ఇది జేబుకు భారంగా మారుతుందని, భద్రత కూడా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందుతున్నారు.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుని నైట్ ఎకానమీ (రాత్రిపూట ఆర్థిక కార్యకలాపాలు) పెంపునకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెబుతోంది. రాబోయే రోజుల్లో నగరంలో రాత్రిపూట కార్యకలాపాలు మరింత పెరుగుతాయని భావిస్తున్న నేపథ్యంలో.. మెట్రో రైలు వేళలను కుదించడం ఈ లక్ష్యానికి విరుద్ధంగా ఉందని రవాణా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాత్రిపూట కార్యకలాపాలను ప్రోత్సహించాలంటే తొలుత సురక్షితమైన అందుబాటు ధరలో ఉన్న ప్రజా రవాణాను అర్ధరాత్రి వరకు విస్తృతం చేయాలని వారు సూచిస్తున్నారు. ఇతర ప్రధాన మెట్రో నగరాలతో పోలిస్తే.. ఢిల్లీలో రాత్రి 11:30 గంటల వరకు, ముంబయిలో రాత్రి 11:50 వరకు చివరి మెట్రో అందుబాటులో ఉంది. హైదరాబాద్‌లో కూడా ఇదివరకు మాదిరిగానే అర్ధరాత్రి వరకు మెట్రో సేవలను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.హైదరాబాద్‌లో రాత్రి 10 గంటల తర్వాత బస్సుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ఉన్న బస్సులు ఎప్పుడు వస్తాయో.. అసలు అవి అందుబాటులో ఉంటాయో లేదో తెలుసుకోవడం కూడా కష్టంగా మారుతుంది. ఈ పరిస్థితుల్లో, రాత్రి వేళల్లో ఎక్కువ మందికి మెట్రోనే నమ్మకమైన, సురక్షితమైన రవాణా ఆధారంగా ఉండేది. ఎక్కడైనా వేడుకలు లేదా ఇతర పనుల మీద రాత్రిపూట వెళ్లినా, మెట్రో ఉందన్న భరోసాతో ఉండేవారు. మెట్రో రైలు తమ ఎనిమిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రయాణికుల నుంచి అభిప్రాయాలు సేకరించినప్పుడు కూడా ప్రధానంగా వినిపించిన డిమాండ్ మెట్రో వేళలు పొడిగించాలనే. అయితే, రాత్రి 11 గంటల తర్వాత వందల్లో కూడా ప్రయాణికులు ఉండటం లేదని, వేళలు పొడిగించడం వలన నిర్వహణ ఖర్చు కూడా పెరుగుతోందని మెట్రో వర్గాలు పేర్కొంటున్నాయి. అయినప్పటికీ ప్రజల భద్రత, నగర ఆర్థిక వ్యవస్థ అవసరాల దృష్ట్యా మెట్రో ఫ్రీక్వెన్సీని పెంచైనా సరే, సేవలను అర్ధరాత్రి వరకు కొనసాగించాలని నగరవాసులు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.

## ఏపీ ప్రజలకు క్రిస్మస్, సంక్రాంతి ఆఫర్.. 30 నుంచి 40శాతం రాయితీ, త్వరపడండి



అమరావతి :ఆప్కో వస్త్ర వాణిజ్య మండలిని పునరుద్ధరిస్తూ, క్రిస్మస్, సంక్రాంతి పండుగల సందర్భంగా భారీ అమ్మకాలు, రాయితీలు ప్రకటించింది ఏపీ ప్రభుత్వం. నేతన్నలకు మేలు, సంస్థ ఆర్థిక బలోపేతం లక్ష్యంగా, ఉత్తరాంధ్రలో అమ్మకాలు పెంచేందుకు 30-40% రాయితీలు అందిస్తున్నారు. ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు, కొత్త రకాల దుస్తుల లభ్యతతో అమ్మకాలు పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజలు ఈ రాయితీలను పొందొచ్చని అధికారులు సూచిస్తున్నారు.ఏపీ ప్రభుత్వం ఆప్కో వస్త్ర వాణిజ్య మండలిని తిరిగి పట్టాలెక్కిస్తోంది. ఈసారి క్రిస్మస్, సంక్రాంతి పండుగల సందర్భంగా భారీ అమ్మకాలు జరపాలని.. ఈ అమ్మకాలను ప్రోత్సహించడానికి రాయితీలు కూడా ఇవ్వాలని సూచించారు. ఈ చర్యల ద్వారా సంస్థ ఆర్థికంగా బలపడాలని, నేతన్నలకు మేలు జరగాలని ఆశిస్తున్నారు. ఇప్పటికే, విజయనగరం రీజియన్‌లో రూ.70 లక్షల విలువైన వస్త్రాలను కొనుగోలు చేశారు. ఉత్తరాంధ్రలోని ఐదు జిల్లాల్లో నేత వస్త్రాల అమ్మకాలను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న దుస్తుల రకాలపై 30 నుంచి 40 శాతం వరకు రాయితీలు అందిస్తున్నారు. ఈ రాయితీలను వినియోగించుకోవాలని వినియోగదారులకు సూచిస్తున్నారు. దీపావళి సమయంలో రాయితీలు ప్రకటించి.. సంక్రాంతి వరకు కొనసాగిస్తున్నారు.ఈ ఏడాది విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని షాపులకు రూ.7.20 కోట్ల అమ్మకాల లక్ష్యాన్ని నిర్దేశించారు. అయితే ఇప్పటివరకు రూ.1.20 లక్షలు మాత్రమే అమ్ముడయ్యాయి. రాబోయే పండగల సమయంలో రూ.3 కోట్ల మేర అమ్మకాలు చేపట్టాలని భావిస్తున్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి, కొత్త రకం నేత దుస్తులను అందుబాటులో ఉంచారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులంతా నేత వస్త్రాలనే కొనాలని ఇప్పటికే ప్రభుత్వం కోరింది. మార్కెటింగ్ వ్యవస్థను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ఈ-కామర్స్ సంస్థలతో జతకట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మింత్ర తదితర సంస్థలతో ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా నేతన్నలు తయారు చేసే వస్త్రాలను ఆన్‌లైన్‌లోనూ అమ్ముకునేందుకు అవకాశం కల్పించింది. ఈ చర్యలు నేత వస్త్రాల అమ్మకాలను పెంచి, నేతన్నలకు ఆర్థికంగా అండగా నిలుస్తాయని ఆశిస్తున్నారు.ఆప్కోలో అమ్మకాలను పెంచడానికి, వ్యాపారులు ప్రత్యేకంగా 200 రకాల దుస్తులను సిద్ధం చేశారు. గతంలో కంటే ఎక్కువ రకాల దుస్తులను అందుబాటులో ఉంచడం ద్వారా ఎక్కువ మంది వినియోగదారులను ఆకట్టుకోవాలని చూస్తున్నారు. కేవలం రాష్ట్రంలోనే కాకుండా, ఇతర రాష్ట్రాలైన తెలంగాణ, కోల్‌కతా, బెంగళూరు నుంచి కూడా నాణ్యమైన పట్టు చీరలను తెప్పించి దుకాణాల్లో ఉంచారు. ప్రతి షోరూమ్‌లో భారీగా సరుకును నిల్వ చేశారు. ఒక్కో షోరూమ్‌లో సుమారు రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు విలువైన దుస్తులు ఉన్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా, ప్రజలు ఎక్కువగా ఉండే అపార్ట్‌మెంట్లు, జనసమ్మర్ధం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనివల్ల కొనుగోలుదారులు సులభంగా దుస్తులను కొనుగోలు చేయవచ్చు. అమ్మకాలను మరింత విస్తృతం చేయడానికి, ఆన్‌లైన్ ద్వారా కూడా అమ్మకాలు చేపట్టనున్నారు. దీనివల్ల దూర ప్రాంతాల వారు కూడా సులభంగా కొనుగోలు చేయవచ్చు. ప్రజలు ఆప్కోలో రాయితీలపై దుస్తుల్ని కొనుగోలు చేయొచ్చని అధికారులు తెలిపారు.

## ఇలాంటి పనికిరాని వస్తువులను పడేయకండి.. లెక్కగట్టి డబ్బులు ఇస్తారు..!

అమరావతి : డిజిటలీకరణ వల్ల ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం విపరీతంగా పెరిగిపోతోంది. దీంతో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు కూడా పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ-వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. హైదరాబాద్‌కు చెందిన 'ఆర్‌ఈ సస్టెయిన్‌బిలిటీ' సంస్థతో అవగాహన ఒప్పందం చేసుకుంది. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ-వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్ కేంద్రాలను ప్రారంభించనుంది. ప్రజలు తెచ్చిన ఈ-వ్యర్థాలకు నగదు చెల్లించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ-వేస్ట్ నిర్వహణపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించింది.ఈ డిజిటల్ ప్రపంచంలో మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు లేకుండా క్షణం గడవడం లేదు. మానవ జీవితంలో ఈ పరికరాల విడదీయలేని భాగంగా మారిపోయాయి. డిజిటల్ ఉపకరణాల వాడకం పెరుగుతున్నాకొద్దీ.. ఈ-వేస్ట్ (ఎలక్ట్రానికి వ్యర్థాలు) కూడా ఎక్కువవుతోంది. పాడైపోయిన ఎలక్ట్రానిక్ పరికరాల విడిభాగాల్లో ప్రమాదకరమైన, పర్యావరణానికి హానిచేసే లెడ్, కాడ్మియం, మెర్క్యురీ వంటివి ఉంటాయి. ఇలాంటి మూలకాల వల్ల నీటి వనరులు కలుషితం అవుతున్నాయి.ఈ-వ్యర్థాలు మట్టి, వాతావరణంలో కూడా కలిసిపోయి విషతుల్యం చేస్తున్నాయి. అందుకే ఇది ప్రపంచవ్యాప్తంగా సమస్యగా మారింది. భవిష్యత్తులో హైదరాబాద్ వంటి నగరాల్లో ఏటా లక్ష టన్నుల వరకు ఈ-వేస్ట్ ఉత్పత్తి అవుతుందని అంచనాలు వెలువడ్డాయి. పల్లెలు, పట్టణాల్లో కూడా ఈ-వేస్ట్ సమస్యగా




మారింది. కొరకరాని కొయ్యగా తయారవుతోన్న ఈ-వేస్ట్ సమస్యను పరిష్కరించడానికి.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుం బిగించింది. ఈ-వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. రాష్ట్రవ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో ఈ-వ్యర్థాల సేకరణ, నిర్వహణ, రీసైక్లింగ్ కోసం కార్యాచరణ రూపొందించింది ఏపీ ప్రభుత్వం. అందులో భాగంగా వీటి నిర్వహణ కోసం హైదరాబాద్‌కు చెందిన 'ఆర్‌ఈ సస్టెయిన్‌బిలిటీ రెల్డన్ రిఫైనింగ్' అనే సంస్థతో కూటమి ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. దీంతో రాష్ట్రంలో ఉన్న నగరాలు, పట్టణాల్లో.. 2-3 ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ప్రారంభం కానున్నాయి.ఈ కేంద్రాల ద్వారా ఇళ్లు, షాపులు, కార్యాలయాల్లో పాడైపోయిన.. ఫోన్లు, కంప్యూటర్లు, కేబుళ్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలు సేకరించనున్నారు. అనంతరం వాటిని ఆర్‌ఈ సస్టెయిన్‌బిలిటీ కంపెనీ.. పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా రీసైక్లింగ్ చేస్తుంది. ఇప్పటికే ఈ-వేస్ట్ నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు రూపొంది ంచింది. 2026 జనవరి 1 నుంచి ఇవి అమలు కానున్నాయి. 4 నెలల క్రితం ఈ కార్యక్రమాన్ని 46 పట్టణాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టగా.. త్వరలో 132 పట్టణ స్థానిక సంస్థల్లోనూ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ-వేస్ట్ నిర్వహణలో ప్రజలను కూడా భాగం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ప్రారంభించనున్న ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాల్లో.. ప్రజలు స్వయంగా వ్యర్థాలను తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించాలని భావిస్తోంది. ప్రజలు తెచ్చిన ఈ-వ్యర్థాలకు ధర నిర్ణయించి.. నగదు చెల్లించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇలా చేయడం వల్ల ప్రజలు, వ్యాపారులు.. తమ ఇళ్లు, దుకాణాల్లోని వ్యర్థాలను పడేయకుండా ఈ-వేస్ట్ కేంద్రాలకు తరలిస్తారని భావిస్తోంది. కాగా ఈ-వేస్ట్ సేకరణకు త్వరలో ఒక మొబైల్ యాప్ కూడా తీసుకొచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. ఆ యాప్‌లో ఈ-వ్యర్థాల వివరాలు నమోదు చేస్తే.. సేకరణ కేంద్రాల సిబ్బంది డబ్బులు ఇచ్చి ఈ వ్యర్థాలు సేకరించే విధంగా యాప్ తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

# ఏపీ ప్రజలకు కొత్త సర్వే..

**కచ్చితంగా మీ వివరాలు చెప్పండి, లేకపోతే ప్రభుత్వ పథకాలకు!**




అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పేరుతో మరోసారి ప్రజల నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తోంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి కుటుంబాల ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ వివరాలు నమోదు చేస్తారు. ఈ డేటాతో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు చేరడంతో పాటు, ఫ్యామిలీ బెనిఫిట్ కార్డ్ జారీ సులభతరం అవుతుంది. డిసెంబర్ 15 నుంచి జనవరి 12 వరకు ఈ సర్వే కొనసాగుతుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి సర్వేకు సిద్ధమైంది. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పేరుతో ప్రజల నుంచి మరోసారి డేటాను సేకరిస్తోంది. రాష్ట్రవ్యాప్తగా నేటి నుంచి గ్రామ సచివాలయం, వార్డు సచివాలయ ఉద్యోగులు ఈ ఫ్యామిలీ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం %ఖఅఊటఊవస ఖీఎఅశ్రీఎ ాబతీజవఎ యాప్‌ను కూడా తీసుకొచ్చింది. ఈ సర్వేలో భాగంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని ప్రభుత్వం నమోదు చేస్తుంది. కుటుంబ ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ సంబంధందించిన సమాచారాన్ని ప్రజల నుంచి సేకరిస్తారు. దాదాపు నెలా పాటూ ఈ సర్వే కొనసాగనుంది. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి, కుటుంబంలోని ప్రతి వ్యక్తి సమాచారాన్ని సేకరిస్తారు. డేటా తీసుకున్న తర్వాత %జు-ఖ్జ% చేయిస్తారు.. అప్పుడు సర్వే ముగుస్తుంది.ఈ సర్వే ద్వారా సేకరించిన డేటాతో ప్రభుత్వ పథకాలు సరైన అర్హులకు చేరేందుకు ఉపయోగంగా ఉంటుందని చెబుతున్నారు. అంతేకాదు ప్రభుత్వం ఫ్యామిలీ బెనిఫిట్ కార్డ్ జారీ చేయడానికి సులభంగా ఉంటుందంటున్నారు. భవిష్యత్ సంక్షేమ పథకాలైన అన్నదాతసుఖీభవ, తల్లికి వందనం సహా ఇతర పథకాలు కూడా ఈ డేటాపైనే ఆధారపడి ఉంటుందట. ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా %జు-ఖ్జ% ఆధారంగా వ్యక్తిగత ం కుటుంబ స్థాయి వివరాల సేకరణ ఉంటుందని చెబుతున్నారు. ఈ సర్వేలో ప్రధానంగా ఆధార్, మొబైల్, విద్య, ఉపాధి, ఆదాయం, ఆస్తులు, గృహ వివరాలు, సామాజిక %ఽ% కుటుంబ మ్యాపింగ్ సమాచారం సేకరిస్తారు. ఈ సర్వే డిసెంబర్ 15న ప్రారంభమై.. జనవరి 12 వరకు కొనసాగుతుందని చెబుతన్నారు.ఈ సర్వే విషయంలో కొన్ని ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. సర్వే జరిగే సమయంలో కుటుంబసభ్యులు అందుబాటులో లేకపోతే పరిస్థితి ఏంటి.. ఎందుకంటే చాలామంది ఉపాధి కోసం వేర్వేరు, వేర్వేరు ప్రాంతాలకు వెళుతున్నారు. ఈ క్రమంలో వారి డేటాను ఎలా సేకరిస్తారన్నది చూడాలి. %జు-ఖ్జ% కూడా ఉండటంతో అందుబాటులో లేని వారి పరిస్థితి ఏంటి.. సర్వే సమయంలో కుటుంబంలో సభ్యులందరూ ఉండాలా, ఒక్కరు ఉంటే సరిపోతుందా అనేది కూడా తెలియాల్సి ఉంది. దీనిపై అధికారులు త్వరలోనే స్పష్టత ఇస్తే బావుంటుంది అంటున్నారు. అలాగే ఈ సర్వే తర్వాత అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్.. ఇలా అన్ని సంక్షేమ పథకాల్లో ఎవరైనా అనర్హులు ఉన్నా తెలిసిపోతుంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు ఈ సర్వేను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ప్రజలు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులతో మాట్లాడి అన్ని వివరాలు తెలుసుకుని.. ఆ తర్వాత ఈ సర్వేను చేయించుకోవడం మంచిది.

# ఏపీలో ఆ పిల్లలు ఒక్కొక్కరికి రూ.5వేలు ఇస్తారు..

అమరావతి : దివ్యాంగుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవిత కేంద్రాల ద్వారా విద్య, వైద్యం అందిస్తోంది. వినికిడి లోపం, పక్షవాతం, బుద్ధి మాంద్యం వంటి సమస్యలున్న పిల్లలకు ప్రత్యేక శిక్షణ, ఆర్థిక సహాయం అందుతోంది. బాలికలకు నెలకు రూ.500, బాలురకు రూ.300 చొప్పున పది నెలలు స్టైఫండ్‌తో పాటు రవాణా భత్యం కూడా లభిస్తుంది. ఈ కేంద్రాల సేవలను విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. శారీరక, మానసిక వైకల్యంతో బాధపడుతున్న పిల్లలకు విద్య, వైద్యం అందించేందుకు ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఈ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు, ఆర్థిక సహాయం గురించి సరైన అవగాహన లేకపోవడంతో ఈ భవిత కేంద్రాలను చాలామంది సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. వినికిడి లోపం, పక్షవాతం, బుద్ధి మాంద్యం, అంగవైకల్యం వంటి సమస్యలున్న పిల్లలకు ఈ కేంద్రాలు అండగా నిలుస్తున్నాయి.దివ్యాంగుల ఎదుగుదలకు అవసరమైన సేవలను భవిత కేంద్రాలు అందిస్తున్నాయి. పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారిని సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నాయి. ప్రభుత్వం ఈ కేంద్రాల ద్వారా అనేక రకాల సేవలను అందిస్తోంది. భవిత కేంద్రాలకు వచ్చే వినికిడి లోపం, మస్తిష్క పక్షవాతం, బుద్ధి మాంద్యం, అంగవైకల్యం ఉన్న బాలురకు నెలకు రూ.300 చొప్పున పది నెలలకు రూ.3 వేలు ఆర్థిక సహాయం అందిస్తారు. బాలికలకు అయితే రవాణా, స్టైఫండ్ కలిపి నెలకు రూ.500 చొప్పున పది నెలలకు రూ.5వేలు చెల్లిస్తారు. ఈ ఆర్థిక సహాయం దివ్యాంగ పిల్లల విద్య, వైద్య అవసరాలకు ఉపయోగపడుతుంది.ఈ భవిత కేంద్రాలు ప్రత్యేక అవసరాలున్న పిల్లల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయి.. అక్క ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. బుద్ధిమాంద్యం, వినికిడి లోపం వంటి సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ప్రతి కేంద్రంలోనూ పిల్లల అవసరాలకు తగినట్లుగా ఒక ఉపాధ్యాయుడు, వారి బాగోగులు చూసుకోవడానికి ఒక ఆయా ఉంటారు. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు యోగా, ఇండోర్ ఆటలు వంటివి ఆడించడం జరుగుతుంది. ఇంకా, ప్రతి సోమవారం ఫిజియోథెరపీ చికిత్సలు అందిస్తారు. ప్రతి శనివారం పిల్లల ఇళ్లకే వెళ్లి, వారికి ఇంటి వద్దనే విద్యను నేర్పిస్తారు. పిల్లలు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, వారికి అవసరమైన సలహాలు ఇస్తారు. పిల్లలకు ఏవైనా సర్జరీలు అవసరమైతే, లేదా వీల్‌ఛైర్లు వంటి ఉపకరణాలు కావాలంటే, వాటి కోసం సూచనలు చేస్తారు. ప్రవర్తనలో ఇబ్బందులున్న పిల్లల పనితీరును మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. దినసరి పనులు వారే చేసుకునేలా వారికి శిక్షణ ఇస్తారు. విద్యాపరమైన బోధనలు కూడా అందిస్తారు. పింఛన్లు పొందడానికి అవసరమైన సదరం సర్టిఫికెట్లు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఉపకరణాలు, కిట్లు, రైలు పాసులు పొందడానికి యూడీఐడీ సర్టిఫికెట్లు వంటివి కూడా ఇక్కడే అందజేస్తారు. అయితే ఈ భవిత కేంద్రాల గురించి చాలా మందికి సరైన అవగాహన లేదు. అంగవైకల్యం ఉన్న పిల్లల తల్లిదండ్రులకు ఈ సేవల గురించి తెలియక, వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. అందుకే, ఈ కేంద్రాల సేవలపై విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. కేంద్రాలకు వచ్చే పిల్లలకు రవాణా కోసం ప్రభుత్వం భత్యం కూడా చెల్లిస్తుంది.


# హైదరాబాద్ వెళ్లేవారికి తీపికబురు.. కొత్త సర్వీసులు ప్రారంభం, పూర్తి వివరాలివే

అమరావతి :ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా ఎయిర్‌బస్‌లు అందుబాటులోకి రానున్నాయి. రాజమహేంద్రవరం నుండి హైదరాబాద్‌కు ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థ ఈ నెల 16 నుండి రెండు ఎయిర్‌బస్ సర్వీసులను ప్రారంభించేందుకు సన్నద్ధం అవుతోంది. ఈ సర్వీసుల ద్వారా ప్రయాణికుల సామర్థ్యం 600 నుండి 800కి పెరిగే అవకాశం ఉంది. బెంగళూరుకు కూడా అలయన్స్ ఎయిర్ కొత్త విమాన సర్వీసును ప్రారంభించే యోచనలో ఉంది.ఏపీ నుంచి కొత్తగా ఎయిర్‌బస్‌లు అందుబాటులోకి రానున్నాయి.. విజయవాడంతో పాటుగా పలు విమానాశ్రయాల నుంచి ఈ సర్వీసులు ప్రారంభంకానున్నాయి. నిన్నటి వరకు చిన్న విమాన సర్వీసులకే పరిమితమైన రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయం నుంచి ఈ ఎయిర్‌బస్ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈనెల 16 నుంచి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థ ఎయిర్‌బస్‌లను అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్ట్ నుంచి హైదరాబాద్‌కు రెండు ఎయిర్‌బస్ సర్వీసులు కొత్త ప్రారంభం అవుతాయని చెబుతున్నారు. ఢిల్లీ, ముంబై మాత్రమే ఉన్న ఈ సర్వీసులు.. ఇక ఏపీ-తెలంగాణ మధ్య కూడా నడవనున్నాయి. అలాగే ఈ సర్వీసుల సంఖ్య నాలుగుకు చేరుతుంది. వాస్తవానికి ప్రతి రోజూ హైదరాబాద్‌కు ఆరు విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి.. వాటిలో దాదాపు




